BHARATH SAMACHAR DIGITAL

25, డిసెంబర్ 2025, గురువారం భారత్ సమాచార్

అక్రమ ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



భారత్ సమాచార్, మహబూబాబాద్ జిల్లా:
మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం బ్రాహ్మణ కొత్తపల్లి శివారు ఆకేరు వాగు నుంచి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న ఎనిమిది ఇసుక ట్రాక్టర్లను బుధవారం రాత్రి పట్టుకొని సీజ్ చేసినట్లు తహసీల్దార్ చంద నరేష్ తెలిపారు. సంబంధిత ఆకేరు వాగులో వివిధ గ్రామాలకు చెందిన ఇసుక దళారులు అక్రమ రవాణాకు పాల్పడుతున్న క్రమంలో తనతోపాటు రెవెన్యూ సిబ్బంది సంబంధిత ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఆయన చెప్పారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

© 2025 Bharath Samachar